క్లుప్తంగా

అభివృద్ధిలో భాగస్వాములు కండి

తహసీల్దార్ రంగారెడ్డి


డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న తహసీల్దార్ రంగారెడ్డి

తలకొండపల్లి: అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని తలకొండపల్లి తహసీల్దార్, ప్రత్యేకాధికారి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాంపూర్‌లో గురువారం స్థానిక నాయకులతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ, హరిమోహన్‌రెడ్డి, కృష్ణ, శ్రవణ్ కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తలకొండపల్లి: మండల పరిధిలోని చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, అఖండదీపారాధన, రక్షాబంధనం, మండపదేవతా ఆహ్వానం , పంచమృత అభిషేకము, ప్రదోషపూజ, భజన కార్యక్రమాలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ పూజారి వెంకటేశ్వరశర్మ తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, మాజీ ఎంపీటీసీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా మల్లు రవిని ప్రకటించాలి



మాట్లాడుతున్న కేశవులు

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఎంపీ మల్లు రవిని ప్రకటించాలని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కేశవులు కోరారు. ఆమనగల్లు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేశవులు మాట్లాడుతూ మల్లు రవి రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ టికెట్ ఇవ్వకున్నా పార్టీ ప్రకటించిన అభ్యర్థి విజయం కోసం ఆయన అంకితభావంతో పనిచేశారని గుర్తుచేశారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి తెలిసిన మల్లు రవి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, మండల కాంగ్రెస్ మాజీజీ అధ్యక్షుడు రాములు, కాంగ్రెస్ నాయకులు హరిలాల్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సమ్మె

అబ్దుల్లాపూర్‌మెట్: టిప్పర్లలలో అధిక లోడు రవాణా చేయడాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నుంచి టిప్పర్ల యజమానులు తలపెట్టిన సమ్మె కొనసాగుతోందని టిప్పర్ లారీ యజమానుల అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి తెలిపారు. సమ్మెలో భాగంగా గురువారం టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్దుపల్లి కూడలిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ టిప్పర్లలలో అధిక లోడును రవాణా చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. అధిక లోడును అరికట్టడడంతో పాటు టిప్పర్లలో పాసింగ్ లోడును రవాణా చేయాలనే డిమాండ్‌తో సమ్మె చేస్తున్నామని, వే బిల్లుతో కూడిన లోడింగ్ చేస్తామని ఇప్పటి వరకు క్రషర్ల యజమాల నుంచి ఎలాంటి హామీ లభించకపోవడంతో సమ్మెను కొనసాగించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో టిప్పర్ల యజమానులు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'ప్రేరణ-24'



కార్యక్రమంలో పాల్గొన్న గోవర్ధన్ శరత్

అబ్దుల్లాపూర్‌మెట్: డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం 'ప్రేరణ 2024' పేరుతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఅంబర్‌పేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేటర్ గోవర్ధన్ హాజరయ్యారు. పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో అనుసరించాల్సిన మెళుకువలపై అవగాహన కల్పించారు.

పారిశుద్ధ్యం.. అధ్వానం

- పొంగిపొర్లుతున్న డ్రైనేజీ
- ఇళ్ల మధ్య నిలుస్తున్న మురుగునీరు
- దుర్వాసనతో ప్రజల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ఇంటి నుంచి బయటకు వస్తే ముక్కుమూసుకోవాల్సిందే. ఇళ్లలో కిటికీలు తెరుచుకొని నిద్రపోవాలంటే భయం. అధ్వాన డ్రయిన్లు.. రోడ్లపై పొంగిపొర్లుతున్న మురుగునీరు.. అపరిశుభ్రత.. సీజనల్ వ్యాధులు ఇది తుర్కయంజాల్ మున్సిపాలిటీ దుస్థితి. పేరుకు మున్సిపాలిటీ అయినా పల్లెల కంటే పరిస్థితి దారుణంగా ఉంది. వసతులలేమితో పుర ప్రజలు అవస్థలు పడుతున్నారు.


ఇళ్ల మధ్యలో నిలిచిన మురుగు నీరు

తుర్కయంజాల్: మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మురుగు నీరంతా ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీ ప్లాట్లలో నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. తుర్కయంజాల్ పాత గ్రామంతో పాటు నూతనంగా వెలిసిన అనేక కాలనీల నుంచి వచ్చే మురుగు నీరంతా కొన్నేళ్లుగా స్థానిక రైతులకు చెందిన బావిలోకి చేరేది. కొన్ని రోజుల క్రితం రైతులు బావిని పూడ్చి వేయడంతో డ్రైనేజీ సమస్య తీవ్రమైంది.

విజృంభిస్తున్న దోమలు

రైతులు బావిని పూడ్చి రెండు, మూడు నెలలు గడుస్తున్నా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఈ సమస్య పరిష్కారం గురించి ఏ నిర్ణయం తీసుకోలేదు. దీంతో సమీపంలోని కాలనీలను మురుగు ముంచెత్తుతోంది. ఫలితంగా ఇళ్ల మధ్యలో మురుగు నీరంతా చేరి భరించలేని దుర్వాసన వెదజల్లుతుంది. మురుగు నీరు నిలిచిపోవడంతో దోమలు, ఈగల వ్యాప్తి విపరీతంగా పెరిగింది. దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. దోమలు, ఈగల వ్యాప్తి వలన రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పందుల సమస్య అధికంగా ఉంది. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు.

> **సమస్య పరిష్కారానికి కృషి**
>
> 
>
> డ్రైనేజీ సమస్య నెలకొన్న మాట వాస్తవమే. మురుగు నీరు మళ్లించేందుకు రైతులతో చర్చలు జరిపాం. కొందరు ఒప్పుకోగా, మరికొందరు అభ్యంతరం తెలుపుతున్నారు. డ్రైనేజీ లైన్ నిర్మాణం చేపడితే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పాలకవర్గంతో చర్చించి పరిష్కారిస్తాం.
>
> సీహెచ్. శ్రీకాంత్, కమిషనర్, తుర్కయంజాల్

కల్యాణం.. కమనీయం

- ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం
- భారీ సంఖ్యలో హాజరైన భక్తులు


వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఆమనగల్లు: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం కన్నులపండుగగా జరిగింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని, కల్యాణ మండపాన్ని పచ్చని తోరణాలు, రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. కల్యాణోత్సవం కోసం మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలివేలు మంగాసమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి కల్యాణమండపానికి గోదాదేవి సత్యం, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, ఫౌండర్ ట్రస్టీ జగన్ తీసుకువచ్చారు. శెట్టిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు స్వామివారికి తలంబ్రాలను తీసుకువచ్చారు. అర్చకుడు నవీన్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో శెట్టిపల్లి గ్రామస్తులతో పాటు ఆమనగల్లు, మాడ్గుల, కందుకూరు, యాచారం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి మండలాలతో పాటు హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పీటీసీ అనురాధ పత్యానాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేశవులు, స్థానిక నాయకులు లక్ష్మణ్‌రావు, చింతల శ్రీను, జంగయ్యాచారి, కృష్ణప్రసాద్, కృష్ణరావు, చంద్రమౌళి, ప్రసాద్, నర్సింహ, వెంకటాచారి, వెంకటయ్య, దేవేందర్‌రావు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


ఆర్థిక సాయం అందజేస్తున్న కుమార్ తదితరులు

తలకొండపల్లి: ఆవుల నారాయణ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ కుమార్ అన్నారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని చంద్రధనలో ఇటీవల ఆవుల నారాయణ మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని కుమార్ పరామర్శించి సానుభూతి తెలియజేశారు. బీజేపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన రూ.7,700 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్, కృష్ణవేణి, శ్రీశైలం, శివ, శంకర్, మనోహర్, రమేశ్, వెంకటేశ్, పాండు, శేఖర్, బాలకృష్ణ, గణేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

ఎంపీడీఓ సుజాత


గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుజాత

కడ్తాల్: గ్రామాల్లో మంచినీటి సరఫరా, వీధిలైట్లు, అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎంపీడీఓ సుజాత సూచించారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ నెల 14 వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వాహణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గ్రామాల్లోని కాలనీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల పరిసరాలు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో, చెత్తచెదారం లేకుండా ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వాహణ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి రాఘవేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు లక్ష్మయ్య, మహేశ్, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు విక్రయిస్తే చర్యలు

ప్రత్యేకాధికారి రాజు


మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాజు

తలకొండపల్లి: మాదక ద్రవ్యాల విక్రయించినా, వినియోగించినా చట్టరీత్యా చర్యలు తప్పవని ప్రత్యేకాధికారి రాజు హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. గురువారం మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మత్తు పానీయాలు, మాదక ద్రవ్యాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యంతో పాటు, కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వందన, శ్రీనివాసురెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ మార్కెట్ చైర్మన్ నల్లాపురం శ్రీనివాసురెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణమ్మ, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసురెడ్డి, అధికారులు, యువకులు, ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు.

ఐకమత్యంతో హక్కుల సాధన

గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్


గౌడ సంఘం క్యాలండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కడ్తాల్: గౌడ కులస్థులు హక్కుల సాధన కోసం ఐక్యమత్యంతో పనిచేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గౌడ సంఘం-2024 క్యాలండర్‌ను సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్థుల సమస్యల పరిష్కారానికి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు. అగ్రకులాలకు దీటుగా గౌడ కులస్థులు విద్యా, ఉపాధి, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించేందుకు సహకరించుకోవాలని సూచించారు. ప్రభుత్వం గౌడ కుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, గీత వృత్తిపై ఆధారపడి ఉన్న గౌడ కులస్థులకు, టీఎఫ్‌టీ లైసెన్స్‌లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు యాదయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్‌గౌడ్, లింగం గౌడ్, నాయకులు శ్రీశైలంగౌడ్, వెంకటయ్యగౌడ్, శంకరయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములుగౌడ్, రమేశ్‌గౌడ్, కేశవులుగౌడ్, శ్రీరాములు గౌడ్,సాయిలుగౌడ్, యాదయ్య, సుమన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆశల పూత


నస్దిక్‌సింగారంలో విరబూసిన మామిడి చెట్టు

యాచారం: విరగబూసిన మామిడి పూత రైతును ఆశల పల్లకి ఎక్కిస్తోంది. మండల పరిధిలోని నస్దిక్‌సింగారం గ్రామంలో మామిడి చెట్టు పూత ఇరగబూసింది. చెట్టు నిండా పూత పూయడంతో గ్రామస్తులు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ ఏడాది పలు గ్రామాల్లో రైతులు ఆశించిన స్థాయితో మామిడి చెట్లకు పూత పూసింది. పూత నిలబడితే దిగుబడిపెరుగుతుందని అన్నదాతలు ఆశిస్తున్నారు.

సంత్ సేవాలాల్ చిరస్మరణీయుడు


సేవాలాల్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజ్

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సేవాలాల్ గుట్ట వద్ద సేవాలాల్ విగ్రహానికి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జెడ్పీటీసీ అనురాధ నివాళులు అర్పించారు. సేవాలాల్ చిరస్మరణీయుడని బాలరాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతునాయక్, సోన శ్రీనునాయక్, చందునాయక్, గన్యనాయక్, పంతునాయక్, రమేశ్‌నాయక్, పాండునాయక్, రమేశ్, గణేశ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని మేడిగడ్డతాండలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లోఎంపీపీ అనిత విజయ్, నాయకులు విజయ్‌రాథోడ్, మల్లేశ్‌నాయక్ పాల్గొన్నారు.

ఆలయానికి శంకుస్థాపన

యాచారం: మండల పరిధిలోని పలు గిరిజన తండాల్లో గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యాచారం మండల కేంద్రంలో గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. మంతన్‌గౌరెల్లి గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్‌కు ఆలయాన్ని నిర్మించడం కోసం ఎంపీటీసీ సభ్యురాలు కొర్ర జ్యోతినాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొర్ర అరవింద్‌నాయక్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. అనంతరం గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ భాష్‌సింగ్, రమావత్ శ్రీనువాస్‌నాయక్, భాస్కర్‌నాయక్, నంది నాయక్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికవేత్త సేవాలాల్

తలకొండపల్లి: మండల కేంద్రంతో పాటు క్రాస్ రోడ్డు వద్ద గిరిజనులు గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహారాజ్ అని గిరిజనులు అభివర్ణించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, కొర్ర కృష్ణ, పాండు నాయక్, లక్ష్మణ్‌నాయక్, దేవులానాయక్, శంకర్‌నాయక్, రవినాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హన్మానాయక్

కొర్ర తండాలో..

మాడ్గుల: మాడ్గుల మండలంలోని కొర్ర తండాలో గిరిజన ప్రజల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రామ్ నాయక్, చందర్ నాయక్, బంజారా యూత్ నాయకులు అఖిల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఆరాధ్యదైవం సేవాలాల్

కడ్తాల్: గిరిజనుల ఆరాధ్యదైవం, గోర్ బంజారా ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్, గిరిజనుల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేశారని, ఆయన చిరస్మరణీయుడని గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ కొనియాడారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంతో పాటు, మైసిగండి, కొండ్రిగానిబోడ్ తండా పంచాయతీల్లో సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతిని ఘనంగా నిర్వహించారు. పలు తండాల్లో జయంతిని పురస్కరించుకుని భోగ్ బండార్, ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సన్మార్గంలో యువత నడవాలని సూచిస్తూ, దేశంలోని కోట్లాది బంజారాలకు సంత్‌సేవాలాల్ ఆరాధ్యుడిగా నిలిచారని గుర్తుచేశారు. సేవాలాల్ చూపిన మార్గంలో ఐక్యమత్యంగా గిరిజనులు ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, హర్యానాయక్, దుద్యానాయక్, జవహర్‌లాల్, సేవ్యాబావోజీ, బీచ్యానాయక్, బిక్కునాయక్, హరిచంద్, రంగానాథ్, హరిచంద్, సేవ్యా, రెడ్యానాయక్, శేఖర్‌గౌడ్, అమర్‌సింగ్, తుల్సీరాం, లక్ష్మణ్, శంకర్‌నాయక్, రాందాస్ నాయక్ పాల్గొన్నారు.


సేవాలాల్ జయంతిలో పాల్గొన్న గిరిజనులు

ధర్మభిక్షంకు ఘన నివాళి

ఇబ్రహీంపట్నం: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతిని పురస్కరించుకొని గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో ఆయన విగ్రహానికి వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు, గౌడ సంఘం సీనియర్ నాయకుడు శ్రీశైలం మాట్లాడుతూ ధర్మభిక్షం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పోరాడారని కొనియాడారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ధర్మభిక్షం విగ్రహాన్ని ప్రతిష్టించాలని, ఇబ్రహీంపట్నంలో ఆయన పేరుతో ఆడిటోరియం నిర్మించేందుకు రెండు ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మహేశ్‌గౌడ్, యాదయ్య, నిరంజన్, శ్రీశైలం, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని పురస్కరించుకుని సీపీఐ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి గురువారం ఘనంగా నివాళులర్పించారు. జాతీయ గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవీంద్రాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యాదిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకుడు అజ్మీర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించండి

ఎంపీపీ సుకన్య


పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

యాచారం: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎంపీపీ సుకన్య సూచించారు. యాచారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని గురువారం గ్రామ నాయకులు, ప్రజలు సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రేణురెడ్డి మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామ పరిశుభ్రతకు చర్యలు తీసుకున్నారు. పలుగు, పార పట్టి చెత్త చెదారాన్ని తొలగించారు. వ్యర్థ పదార్థాలు తొలగించి మురుగు కాల్వలను శుభ్రపరిచారు. ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచంగ్ పౌడర్ చల్లారు. కార్యదర్శి, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జీపీల అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

ఇబ్రహీంపట్నం రూరల్: పంచాయతీల అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని ఇబ్రహీంపట్నం మండల పంచాయతీ రాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి కొనియాడారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ఉప్పరిగూడ, పోచారం గ్రామాల్లో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరిగూడ, పోచారం గ్రామాల పంచాయతీ కార్మికులను సన్మానించారు . అనంతరం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ప్రణాళికను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి అందరూ పాటుపడాలన్నారు.

క్లుప్తంగా

అభివృద్ధిలో భాగస్వాములు కండి

తహసీల్దార్ రంగారెడ్డి



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న తహసీల్దార్ రంగారెడ్డి

తలకొండపల్లి: అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని తలకొండపల్లి తహసీల్దార్, ప్రత్యేకాధికారి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాంపూర్‌లో గురువారం స్థానిక నాయకులతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ, హరిమోహన్‌రెడ్డి, కృష్ణ, శ్రవణ్ కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తలకొండపల్లి: మండల పరిధిలోని చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, అఖండదీపారాధన, రక్షాబంధనం, మండపదేవతా ఆహ్వానం, పంచమృత అభిషేకము, ప్రదోషపూజ, భజన కార్యక్రమాలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ పూజారి వెంకటేశ్వరశర్మ తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, మాజీ ఎంపీటీసీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా మల్లు రవిని ప్రకటించాలి



మాట్లాడుతున్న కేశవులు

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఎంపీ మల్లు రవిని ప్రకటించాలని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కేశవులు కోరారు. ఆమనగల్లు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేశవులు మాట్లాడుతూ మల్లు రవి రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ టికెట్ ఇవ్వకున్నా పార్టీ ప్రకటించిన అభ్యర్థి విజయం కోసం ఆయన అంకితభావంతో పనిచేశారని గుర్తుచేశారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి తెలిసిన మల్లు రవి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, మండల కాంగ్రెస్ మాజీజీ అధ్యక్షుడు రాములు, కాంగ్రెస్ నాయకులు హరిలాల్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సమ్మె

అబ్దుల్లాపూర్‌మెట్: టిప్పర్లలో అధిక లోడు రవాణా చేయడాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నుంచి టిప్పర్ల యజమానులు తలపెట్టిన సమ్మె కొనసాగుతోందని టిప్పర్ లారీ యజమానుల అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి తెలిపారు. సమ్మెలో భాగంగా గురువారం టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్దుపల్లి కూడలిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ టిప్పర్లలో అధిక లోడును రవాణా చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. అధిక లోడును అరికట్టడడంతో పాటు టిప్పర్లలో పాసింగ్ లోడును రవాణా చేయాలనే డిమాండ్‌తో సమ్మె చేస్తున్నామని, వే బిల్లుతో కూడిన లోడింగ్ చేస్తామని ఇప్పటి వరకు క్రషర్ల యజమాల నుంచి ఎలాంటి హామీ లభించకపోవడంతో సమ్మెను కొనసాగించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో టిప్పర్ల యజమానులు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'ప్రేరణ-24'



కార్యక్రమంలో పాల్గొన్న గోవర్ధన్ శరత్

అబ్దుల్లాపూర్‌మెట్: డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం 'ప్రేరణ 2024' పేరుతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఅంబర్‌పేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేటర్ గోవర్ధన్ హాజరయ్యారు. పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో అనుసరించాల్సిన మెళుకువలపై అవగాహన కల్పించారు.

పారిశుద్ధ్యం.. అధ్వానం

- పొంగిపొర్లుతున్న డ్రైనేజీ
- ఇళ్ల మధ్య నిలుస్తున్న మురుగునీరు
- దుర్వాసనతో ప్రజల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ఇంటి నుంచి బయటకు వస్తే ముక్కుమూసుకోవాల్సిందే. ఇళ్లలో కిటికీలు తెరుచుకొని నిద్రపోవాలంటే భయం. అధ్వాన డ్రయిన్లు.. రోడ్లపై పొంగిపొర్లుతున్న మురుగునీరు.. అపరిశుభ్రత.. సీజనల్ వ్యాధులు ఇది తుర్కయంజాల్ మున్సిపాలిటీ దుస్థితి. పేరుకు మున్సిపాలిటీ అయినా పల్లెల కంటే పరిస్థితి దారుణంగా ఉంది. వసతులలేమితో పుర ప్రజలు అవస్థలు పడుతున్నారు.



ఇళ్ల మధ్యలో నిలిచిన మురుగు నీరు

తుర్కయంజాల్: మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మురుగు నీరంతా ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీ ప్లాట్లలో నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. తుర్కయంజాల్ పాత గ్రామంతో పాటు నూతనంగా వెలిసిన అనేక కాలనీల నుంచి వచ్చే మురుగు నీరంతా కొన్నేళ్లుగా స్థానిక రైతులకు చెందిన బావిలోకి చేరేది. కొన్ని రోజుల క్రితం రైతులు బావిని పూడ్చి వేయడంతో డ్రైనేజీ సమస్య తీవ్రమైంది.

విజృంభిస్తున్న దోమలు

రైతులు బావిని పూడ్చి రెండు, మూడు నెలలు గడుస్తున్నా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఈ సమస్య పరిష్కారం గురించి ఏ నిర్ణయం తీసుకోలేదు. దీంతో సమీపంలోని కాలనీలను మురుగు ముంచెత్తుతోంది. ఫలితంగా ఇళ్ల మధ్యలో మురుగు నీరంతా చేరి భరించలేని దుర్వాసన వెదజల్లుతుంది. మురుగు నీరు నిలిచిపోవడంతో దోమలు, ఈగల వ్యాప్తి విపరీతంగా పెరిగింది. దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. దోమలు, ఈగల వ్యాప్తి వలన రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పందుల సమస్య అధికంగా ఉంది. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి కృషి



డ్రైనేజీ సమస్య నెలకొన్న మాట వాస్తవమే. మురుగు నీరు మళ్లించేందుకు రైతులతో చర్చలు జరిపాం. కొందరు ఒప్పుకోగా, మరికొందరు అభ్యంతరం తెలుపుతున్నారు. డ్రైనేజీ లైన్ నిర్మాణం చేపడితే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పాలకవర్గంతో చర్చించి పరిష్కారిస్తాం.

సీహెచ్. శ్రీకాంత్, కమిషనర్, తుర్కయంజాల్

కల్యాణం.. కమనీయం

- ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం
- భారీ సంఖ్యలో హాజరైన భక్తులు



వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఆమనగల్లు: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం కన్నులపండుగగా జరిగింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని, కల్యాణ మండపాన్ని పచ్చని తోరణాలు, రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. కల్యాణోత్సవం కోసం మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలివేలు మంగాసమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి కల్యాణమండపానికి గోదాదేవి సత్యం, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, ఫౌండర్ ట్రస్టీ జగన్ తీసుకువచ్చారు. శెట్టిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు స్వామివారికి తలంబ్రాలను తీసుకువచ్చారు. అర్చకుడు నవీన్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో శెట్టిపల్లి గ్రామస్తులతో పాటు ఆమనగల్లు, మాడ్గుల, కందుకూరు, యాచారం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి మండలాలతో పాటు హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పీటీసీ అనురాధ పత్యానాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేశవులు, స్థానిక నాయకులు లక్ష్మణ్‌రావు, చింతల శ్రీను, జంగయ్యాచారి, కృష్ణప్రసాద్, కృష్ణరావు, చంద్రమౌళి, ప్రసాద్, నర్సింహ, వెంకటాచారి, వెంకటయ్య, దేవేందర్‌రావు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఆర్థిక సాయం అందజేస్తున్న కుమార్ తదితరులు

తలకొండపల్లి: ఆవుల నారాయణ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ కుమార్ అన్నారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని చంద్రధనలో ఇటీవల ఆవుల నారాయణ మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని కుమార్ పరామర్శించి సానుభూతి తెలియజేశారు. బీజేపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన రూ.7,700 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్, కృష్ణవేణి, శ్రీశైలం, శివ, శంకర్, మనోహర్, రమేశ్, వెంకటేశ్, పాండు, శేఖర్, బాలకృష్ణ, గణేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

ఎంపీడీఓ సుజాత



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుజాత

కడ్తాల్: గ్రామాల్లో మంచినీటి సరఫరా, వీధిలైట్లు, అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎంపీడీఓ సుజాత సూచించారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ నెల 14 వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వాహణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గ్రామాల్లోని కాలనీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల పరిసరాలు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో, చెత్తచెదారం లేకుండా ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వాహణ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి రాఘవేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు లక్ష్మయ్య, మహేశ్, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు విక్రయిస్తే చర్యలు

ప్రత్యేకాధికారి రాజు



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాజు

తలకొండపల్లి: మాదక ద్రవ్యాల విక్రయించినా, వినియోగించినా చట్టరీత్యా చర్యలు తప్పవని ప్రత్యేకాధికారి రాజు హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. గురువారం మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మత్తు పానీయాలు, మాదక ద్రవ్యాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యంతో పాటు, కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వందన, శ్రీనివాసురెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ మార్కెట్ చైర్మన్ నల్లాపురం శ్రీనివాసురెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణమ్మ, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసురెడ్డి, అధికారులు, యువకులు, ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు.

ఐకమత్యంతో హక్కుల సాధన



గౌడ సంఘం క్యాలండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్

కడ్తాల్: గౌడ కులస్థులు హక్కుల సాధన కోసం ఐక్యమత్యంతో పనిచేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గౌడ సంఘం-2024 క్యాలండర్‌ను సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్థుల సమస్యల పరిష్కారానికి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు. అగ్ర కులాలకు ధీటుగా గౌడ కులస్థులు విద్యా, ఉపాధి, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించేందుకు సహకరించుకోవాలని సూచించారు. ప్రభుత్వం గౌడ కుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, గీత వృత్తిపై ఆధారపడి ఉన్న గౌడ కులస్థులకు, టీఎఫ్‌టీ లైసెన్స్‌లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు యాదయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్‌గౌడ్, లింగం గౌడ్, నాయకులు శ్రీశైలంగౌడ్, వెంకటయ్యగౌడ్, శంకరయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములుగౌడ్, రమేశ్‌గౌడ్, కేశవులుగౌడ్, శ్రీరాములు గౌడ్,సాయిలుగౌడ్, యాదయ్య, సుమన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆశల పూత

యాచారం: విరబూసిన మామిడి పూత రైతును ఆశల పల్లకి ఎక్కిస్తోంది. మండల పరిధిలోని నస్దిక్‌సింగారం గ్రామంలో మామిడి చెట్టుకు పూత విరబూసింది. చెట్టు నిండా పూత పూయడంతో గ్రామస్తులు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ ఏడాది పలు గ్రామాల్లో రైతులు ఆశించిన స్థాయితో మామిడి చెట్లకు పూత పూసింది. పూత నిలబడితే దిగుబడిపెరుగుతుందని అన్నదాతలు ఆశిస్తున్నారు.



నస్దిక్‌సింగారంలో విరబూసిన మామిడి చెట్టు

సంత్ సేవాలాల్ చిరస్మరణీయుడు



సేవాలాల్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజ్

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సేవాలాల్ గుట్ట వద్ద సేవాలాల్ విగ్రహానికి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జెడ్పీటీసీ అనురాధ నివాళులు అర్పించారు. సేవాలాల్ చిరస్మరణీయుడని బాలరాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతునాయక్, సోన శ్రీనునాయక్, చందునాయక్, గన్యనాయక్, పంతునాయక్, రమేశ్‌నాయక్, పాండునాయక్, రమేశ్, గణేశ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని మేడిగడ్డతాండలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లోఎంపీపీ అనిత విజయ్, నాయకులు విజయ్‌రాథోడ్, మల్లేశ్‌నాయక్ పాల్గొన్నారు.

ఆలయానికి శంకుస్థాపన

యాచారం: మండల పరిధిలోని పలు గిరిజన తండాల్లో గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యాచారం మండల కేంద్రంలో గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. మంతన్‌గౌరెల్లి గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్‌కు ఆలయాన్ని నిర్మించడం కోసం ఎంపీటీసీ సభ్యురాలు కొర్ర జ్యోతినాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొర్ర అరవింద్‌నాయక్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. అనంతరం గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ భావ్‌సింగ్, రమావత్ శ్రీనువాస్‌నాయక్, భాస్కర్‌నాయక్, నంది నాయక్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికవేత్త సేవాలాల్

తలకొండపల్లి: మండల కేంద్రంతో పాటు క్రాస్ రోడ్డు వద్ద గిరిజనులు గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహారాజ్ అని గిరిజనులు అభివర్ణించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, కొర్ర కృష్ణ, పాండు నాయక్, లక్ష్మణ్‌నాయక్, దేవులానాయక్, శంకర్‌నాయక్, రవినాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హన్మానాయక్

కొర్ర తండాలో..

మాడ్గుల: మాడ్గుల మండలంలోని కొర్ర తండాలో గిరిజన ప్రజల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రామ్ నాయక్, చందర్ నాయక్, బంజారా యూత్ నాయకులు అఖిల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఆరాధ్యదైవం సేవాలాల్

కడ్తాల్: గిరిజనుల ఆరాధ్యదైవం, గోర్ బంజారా ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్, గిరిజనుల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేశారని, ఆయన చిరస్మరణీయుడని గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ కొనియాడారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంతో పాటు, మైసిగండి, కొండ్రిగానిబోడ్ తండా పంచాయతీల్లో సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతిని ఘనంగా నిర్వహించారు. పలు తండాల్లో జయంతిని పురస్కరించుకుని భోగ్ బండార్, ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సన్మార్గంలో యువత నడవాలని సూచిస్తూ, దేశంలోని కోట్లాది బంజారాలకు సంత్‌సేవాలాల్ ఆరాధ్యుడిగా నిలిచారని గుర్తుచేశారు. సేవాలాల్ చూపిన మార్గంలో ఐక్యమత్యంగా గిరిజనులు ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, హర్యానాయక్, దుద్యానాయక్, జవహర్‌లాల్, సేవ్యాబావోజీ, బీచ్యానాయక్, బిక్కునాయక్, హరిచంద్, రంగానాథ్, హరిచంద్, సేవ్యా, రెడ్యానాయక్, శేఖర్‌గౌడ్, అమర్‌సింగ్, తుల్సీరాం, లక్ష్మణ్, శంకర్‌నాయక్, రాందాస్ నాయక్ పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతిలో పాల్గొన్న గిరిజనులు

ధర్మభిక్షంకు ఘన నివాళి

ఇబ్రహీంపట్నం: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతిని పురస్కరించుకొని గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు, గౌడ సంఘం సీనియర్ నాయకుడు శ్రీశైలం మాట్లాడుతూ ధర్మభిక్షం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పోరాడారని కొనియాడారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ధర్మభిక్షం విగ్రహాన్ని ప్రతిష్టించాలని, ఇబ్రహీంపట్నంలో ఆయన పేరుతో ఆడిటోరియం నిర్మించేందుకు రెండు ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మహేశ్‌గౌడ్, యాదయ్య, నిరంజన్, శ్రీశైలం, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని పురస్కరించుకుని సీపీఐ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి గురువారం ఘనంగా నివాళులర్పించారు. జాతీయ గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవీంద్రాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యాదిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకుడు అజ్మీర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించండి

ఎంపీపీ సుకన్య



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

యాచారం: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎంపీపీ సుకన్య సూచించారు. యాచారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని గురువారం గ్రామ నాయకులు, ప్రజలు సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రేణురెడ్డి మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామ పరిశుభ్రతకు చర్యలు తీసుకున్నారు. పలుగు, పార పట్టి చెత్త చెదారాన్ని తొలగించారు. వ్యర్థ పదార్థాలు తొలగించి మురుగు కాల్వలను శుభ్రపరిచారు. ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యదర్శి, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జీపీల అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

ఇబ్రహీంపట్నం రూరల్: పంచాయతీల అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని ఇబ్రహీంపట్నం మండల పంచాయతీ రాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి కొనియాడారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ఉప్పరిగూడ, పోచారం గ్రామాల్లో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరిగూడ, పోచారం గ్రామాల పంచాయతీ కార్మికులను సన్మానించారు. అనంతరం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ప్రణాళికను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి అందరూ పాటుపడాలన్నారు.